News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :109 | ఖమ్మం | గురువారం, జూన్ 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# అంగన్‌వాడీల్లో ఎగ్ బిర్యానీ!

## వారంలో ఒకటి, రెండు సార్లు

- పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు
- కేంద్రాల్లో 57 రకాల ఆటవస్తువులు
- ప్లే స్కూల్స్ కు దీటుగా మార్పు
- చిన్నారులకు సీతక్క గుడ్ న్యూస్
- సెల్ఫీ విత్ అంగన్వాడి సక్సెస్ చేయాలి
- గర్భిణులు, బాలింతల కోసం బెంచీలు
- సెంటర్లకు అధునాతన మొబైల్స్

రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించనున్నారు. వారానికి రెండు, మూడు సార్లు వడ్డించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఇస్తున్న భోజనాన్ని మరింత రుచికరంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, మహిళా,

వివరాలు 2లో..



# చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..

# 11 మంది మృతి

- ఇంతమంది వస్తారని ఊహించలేదు: తొక్కిసలాట ఘటనపై సీఎం సిద్ధరామయ్య
- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి, పలువురికి గాయాలు
- ఊహించనంత జనం వచ్చారన్న సీఎం సిద్ధరామయ్య
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటన



బెంగళూరులో బుధవారం ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని తాము ఊహించలేకపోయామని ఆయన విచారం వ్యక్తం చేశారు. విలేకరులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, “ఈ దుర్ఘటన మా విజయోత్సాహాన్ని నీరుగార్చింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను”

వివరాలు 2లో..

# ఇథనాల్ పరిశ్రమపై పెల్లుబికిన ఆగ్రహం

- ఏర్పాటును వ్యతిరేకిస్తూ కంపెనీ సామగ్రి ధ్వంసం, కంటెయినర్‌కు నిప్పు
- పరిశ్రమ ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ఆందోళన చేస్తున్న ప్రజలు



గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ పరిశ్రమ ఏర్పాటు చేయవద్దంటూ ఉన్నతాధికారుల

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. తొమ్మిది నెలలుగా సమీప 10 గ్రామాల ప్రజలు చేపడుతున్న ఆందోళన బుధవారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కంపెనీ వారు ఏర్పాటు చేసుకున్న గుడారాలు, సామగ్రిని నిరసనకారులు ధ్వంసం చేశారు. గ్రామ శివారులో గాయత్రి కంపెనీ వారు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టేందుకు 2024 అక్టోబరులో గుడారాలు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచే

వివరాలు 2లో..

# సీఎం రేవంత్ నిర్లక్ష్యంతో రాష్ట్రానికి అరిష్టం



- కోడెలకు గడ్డి లేదు.. ఎర్రగడ్డ మానసిక రోగులకు అన్నం పెట్టరు
- రేవంత్ రెడ్డి పాలనంతా ఆగమాగం
- ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతల్లేవ్?

వివరాలు 2లో..

# వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత



- పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిన బొత్స
- వెన్నుపోటు దినం కార్యక్రమం
- విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నేత
- వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించిన పార్టీ కార్యకర్తలు, నేతలు

వివరాలు 2లో..

# రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు.. కాళేశ్వరం విచారణపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

- కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనని కవిత ఆరోపణ
- కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం
- ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు
- ఇది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని విమర్శ
- రైతుల సంక్షేమం కోసమే కాళేశ్వరం కట్టామని వెల్లడి



కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐపీ)పై జరుగుతున్న విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యగా మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆమె విమర్శించారు. ఈ ప్రాజెక్టులో జరిగినట్లు చెబుతున్న ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. కేసీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు నోటీసులు

వివరాలు 2లో..

# అందుకే ‘వెన్నుపోటు దినం’గా పాటిస్తున్నాం



- చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హామీ నెరవేర్చలేదన్న జగన్
- ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపణ
- రాష్ట్రవ్యాప్తంగా ‘వెన్నుపోటు దినం’కు భారీ స్పందన వచ్చిందని వెల్లడి
- ప్రజల ఆవేదన, ఆగ్రహం వెల్లువెత్తిందన్న వైసీపీ అధినేత
- న్యాయం, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ

చంద్రబాబు అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా దారుణంగా మోసం చేశారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, అందుకే జూన్ 4వ తేదీని ‘వెన్నుపోటు దినం’గా పాటిస్తున్నామని ఆయన ప్రకటిం చారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా

వివరాలు 2లో..

# సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు



- పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర విమర్శలు
- సనాతన ధర్మంలో విడాకులకు తావులేదని, మరి పవన్‌కు ఎలా వర్తిస్తుందని ప్రశ్న
- మూడు పెళ్లిళ్లు, విడాకుల అంశాన్ని ప్రస్తావిస్తూ నారాయణ ఘాటు వ్యాఖ్యలు
- సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్
- సనాతన ధర్మం సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే అరాచక సిద్ధాంతమని ఆరోపణ

వివరాలు 2లో..

# చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట.. 11 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఆ అని అన్నారు. మంగళవారంరాత్రి ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఆలస్యంగా ముగియడంతో, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఈ విజయోత్సవాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ భాగస్వామ్యంతో కూడా కొన్ని కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టామని ఆయన వివరించారు.

"ప్రజల స్పందన మా అంచనాలను మించిపోయింది. విధానసౌధ ముందు లక్షకు పైగా జనం గుమిగూడినా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. కానీ చిన్నస్వామి స్టేడియం వద్ద ఈ విషాదం సంభవించింది. క్రికెట్ అసోసియేషన్ గానీ, ప్రభుత్వం గానీ ఇంతటి పరిణామం ఊహించలేదు. స్టేడియం సామర్థ్యం 35,000 కాగా, రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చారని అంచనా. స్టేడియం సామర్థ్యానికి అనుగుణంగానే ప్రజలు వస్తారని భావించాం" అని సిద్ధరామయ్య తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని ఆయన ప్రకటించారు.

**చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట.. 11 మంది మృతి**

ఈ దుర్ఘటనపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. తొక్కిసలాటలో ఎంతమంది మరణించారనే దానిపై ఇప్పుడే స్పష్టమైన సమాచారం ఇవ్వలేమని ఆయన తెలిపారు. "మృతుల వివరాలను ధృవీకరించాల్సి ఉంది. భద్రత కోసం 5,000 మందికి పైగా సిబ్బందిని ఏర్పాటు చేశాం. అయితే, అక్కడ ఉన్నది ఉత్సాహంతో ఉన్న యువత. వారిపై లాఠీఛార్జ్ చేయలేము కదా" అని డీకే శివకుమార్ అన్నారు.ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ తొక్కిసలాటలో పది మంది వరకు మృతి చెందగా, యాభై మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు ఆర్సీబీ జట్టు బుధవారం మధ్యాహ్నం 2.45 గంటలకు హెచ్ఏఎల్ విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడ ఆటగాళ్లకు ఘన స్వాగతం లభించింది. కర్ణాటక ప్రభుత్వం విధానసౌధ ప్రాంగణంలో క్రికెటర్లను సన్మానించాలని నిర్ణయించడంతో జట్టు సభ్యులు బస్సుల్లో సాయంత్రం 4.30 గంటలకు విధానసౌధలో అడుగుపెట్టారు.. అక్కడ గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాత్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. పావుగంటలోనే కార్యక్రమం ముగిసింది. తర్వాత చిన్నస్వామి స్టేడియంలో జట్టును సన్మానించడానికి కర్ణాటక క్రికెట్ సమాఖ్య సన్నాహాలు చేసింది. విధాన సౌధ నుంచి ఆ స్టేడియం కేవలం అర కిలోమీటరు దూరంలోనే ఉంటుంది. అక్కడ సాయంత్రం 6 గంటలకు విజయోత్సవాలు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అప్పటికే ఆ ప్రాంతానికి భారీ ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. అంచనాకు మించి జనం రావడంతో నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. స్టేడియం సామర్థ్యం 35 వేల మంది మాత్రమే. కానీ మూడు లక్షల మందికి పైగా అభిమానులు తోసుకొచ్చారు. అదే సమయంలో వర్షం కురవడంతో సాయంత్రం 4 గంటల సమయంలో వెనుక గేటు వద్ద తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాతపడ్డారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లోనే సాయంత్రం 6.10 గంటల సమయంలో క్రికెట్ జట్టు స్టేడియంలోకి ప్రవేశించగా, 6.30 గంటలకల్లా విజయోత్సవ కార్యక్రమం ముగిసింది.

**ఐదుగురి పరిస్థితి విషమం**

తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వివరించారు. వారికి ఐసీయూల్లో చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోగా, ఆస్పత్రుల్లో చేర్చేలోగా ముగ్గురు, చికిత్స సమయంలో ఐదుగురు మరణించారు. ఈ దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరిహారం..**

విజయోత్సవ వేళ ఈ దుర్ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అంచనాకు మించి అభిమానులు చేరుకోవడంతో నియంత్రణ సాధ్యపడలేదని వెల్లడించారు. ఈ అనూహ్య ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారి చికిత్స వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. గాయాలపాలైన వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారని వివరించారు. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు తొక్కిసలాటకు సర్కారు వైఫల్యమే కారణమని విపక్షాలు ఆరోపించాయి. హెచ్ఏఎల్ నుంచి విధానసౌధ వరకు విజయోత్సవ ర్యాలీకి అనుమతి ఇచ్చి ఉంటే లక్షలమంది ఒకేచోట చేరుకోవాల్సిన అవసరం ఉండేది కాదని విపక్ష నేత ఆర్.అశోక్ వ్యాఖ్యానించారు.

**ఏపీ గవర్నర్, సీఎం విచారం**

బెంగళూరు చినస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టు సన్మాన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందడంపై ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**దురదృష్టకర ఘటన: కిషన్‌రెడ్డి**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకర ఘటన అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, ఆ రాష్ట్ర పోలీసుల వైఫల్యమే కారణమని ఆరోపించారు.

**మృతుల్లో ఎక్కువ మంది 20 ఏళ్లలోపు వారే**

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కప్‌ను అందుకున్న అభిమాన క్రీడాకారులను చూడాలన్న ఆశలు ఆవిరయ్యాయి. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమం కాస్తా తొక్కిసలాట కారణంగా చిన్నస్వామి స్టేడియం బాధితుల రోదనలతో నిండిపోయింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా వారిలో తొమ్మిదిమంది వయసు 20 ఏళ్లలోపే. ఆస్పత్రుల్లో చేరిన వారి సంఖ్య అధికారికంగా 35కు పైగా ఉండగా చిన్నపాటి గాయాలతో ఇంటికి చేరిన వారు, ఇతర ఆస్పత్రుల్లో చేరినవారి సంఖ్య 400కు పైగా ఉంటుందని అంచనా.

# రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు..
# కాళేశ్వరం విచారణపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఇవ్వడం అంటే... మొత్తం తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. ఈ చర్యను నిరసిస్తూ ఈరోజు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో ఆమె నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... "ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది జవాబుదారీతనం కోసం కాదు. కేవలం రాజకీయంగా పరువు తీయడం కోసం. ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్ ఏం తప్పు చేశారు? ఆయనకు నోటీసులు ఇస్తే, యావత్ తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే" అని ఆమె అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఒక పరివర్తనాత్మక కార్యక్రమంగా కాళేశ్వరం ప్రాజెక్టును కవిత పేర్కొన్నారు. 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1500 కిలోమీటర్ల కాలువలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని ఆమె గుర్తుచేశారు. "కాళేశ్వరాన్ని రైతుల సంక్షేమం, భవిష్యత్ తరాల కోసం నిర్మించారు కానీ, రాజకీయాల కోసం కాదు. ఈరోజు, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోరాడి సాధించుకున్న ప్రగతిని నాశనం చేస్తోంది. ఎలాంటి కక్ష సాధింపు చర్యలు తీసుకున్నా, ఏ ప్రభుత్వం కూడా కేసీఆర్ వారసత్వాన్ని తగ్గించలేదు" అని కవిత పేర్కొన్నారు. నిజం కచ్చితంగా బయటకొస్తుందని, తెలంగాణ ప్రజలకు నిజంగా ఎవరు సేవ చేశారో చరిత్ర గుర్తుంచుకుంటుందని ఆమె తెలిపారు. గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడాలని డిమాండ్ చేసిన కవిత, కాంగ్రెస్, బీజేపీలు సాగునీరు, రాష్ట్ర సంక్షేమం విషయంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ చేస్తున్న ఒక ప్రణాళికాబద్ధమైన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. కాగా, కేసీఆర్‌తో పాటు మరో ఇద్దరు మాజీ మంత్రులకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

# ఇథనాల్ పరిశ్రమపై పెల్లుబికిన ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

కు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 23 నుంచి ఫిబ్రవరి 11 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హామీ మేరకు విరమించారు. ఆర్డీవో వద్ద జరిగిన చర్చల్లోనూ పరిశ్రమను వ్యతిరేకించారు. బుధవారం తిరిగి పనులు ప్రారంభించేందుకు సామగ్రితో సహా కూలీలు వచ్చారు. దీంతో గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించారు. కంపెనీకి చెందిన వ్యక్తులు, రైతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పనులు చేయబోమని చెప్పి, ఎలా చేస్తారంటూ ఆయా గ్రామాల రైతులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు.. ఇలా సుమారు వెయ్యి మందికి పైగా పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మోహరించిన పోలీసు బలగాలు వారిని అడ్డుకున్నాయి. అయినప్పటికీ కొందరు వెళ్లేందుకు ప్రయత్నించడంతో తోపులాట చోటుచేసుకుంది. మరియమ్మ అనే మహిళ తలకు గాయమైంది. ఆగ్రహించిన ప్రజలు పరిశ్రమ ఏర్పాటు ప్రాంతానికి పరుగులు పెట్టి, సామగ్రి ధ్వంసం చేశారు. వారు వేసుకున్న రెండు గుడారాలు కూల్చేశారు. తరువాత కంటెయినర్‌తో సహా గుడారాలకు నిప్పుపెట్టారు. రెండు జేసీబీ, రెండు కార్లు, టిప్పర్ అద్దాలను ధ్వంసం చేశారు. అక్కడ పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమారు. డీఎస్పీ మొగులయ్య ఆధ్వర్యంలో పోలీసులు శ్రమించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సంఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని డీఎస్పీ తెలిపారు.

**వాహనాన్ని ధ్వంసం చేస్తున్న ఆందోళనకారులు**

**బౌన్సర్లతో కొట్టించారు: ఎమ్మెల్యే విజయుడు**

ప్రజలు, రైతులు ఆందోళన చేస్తే పరిశ్రమకు చెందిన ప్రైవేటు బౌన్సర్లు, పోలీసులు వారిని కొట్టి ఠాణాలకు తరలించడం సబబు కాదని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో రాజోలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 46 మందిని మానవపాడు ఠాణాకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఠాణాకు చేరుకు న్నారు. బాధితుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. బౌన్సర్లు కొట్టడంతో పలువురు రైతులు గాయాలపాలయ్యారన్నారు.

# అంగన్ వాడీల్లో ఎగ్ బిర్యానీ!!
# వారంలో రెండు, మూడు సార్లు..

శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు.రాజేంద్ర నగర్ లో నిర్వహించిన తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమధన సదస్సులో ఆమె మాట్లాడారు.చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. బడి గంట తరహాలో అంగన్వాడి కేంద్రాల్లోనూ బెల్సును తీసుకురావాలని సూచించారు. ఉదయం గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. పిల్లలు ఉల్లాసంగా గడిపేలా 57 రకాల ఆటవస్తువులను అంగన్ వాడీ కేంద్రాల్లో అందుబాటులో పెడతామని తెలిపారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మూలంగా కాస్త ఆలస్యమైందని, త్వరలో ఆ పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు.అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు నేల మీద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను తొలగించేందుకు అంగన్వాడి కేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రస్తుతం వినియోగిస్తున్న మొబైల్ స్థానంలో అధునాతన మొబైల్స్ ను త్వరలో అందజేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపునకు, మేధో వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. అంగన్ వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ దీటుగా తీర్చిదిద్దబోతున్నట్టు ఆమె వివరించారు. అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్ ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ అమృతం ద్వారా కౌమార బాలికలకు పోషకాలతో కూడిన చిక్కిలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. అంగన్వాడీలు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

# వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) బొత్స సత్యనారాయణ బుధవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా ఆయన విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన వేదికపై మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దాంతో కార్యకర్తలు వెంటనే ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ఈ సంఘటన తాలూకు వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం ఎలా ఉందనే విషయం తెలియాల్సి ఉంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా బొత్స అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

గతంలో మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణకు స్వల్ప అస్వస్థత కారణంగానే ఇలా జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది ఆయనకు అవసరమైన చికిత్స అందిస్తున్నారని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. అనారోగ్యానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి, ఆ తర్వాత 2015లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా కొనసాగుతున్నారు. తాజాగా ఈ సంఘటనతో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. సీనియర్ వైసీపీ నాయకులు, శ్రేయోభిలాషులు ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్నారు.

## సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మంలో విడాకులకు తావులేదని, మరి పవన్ కల్యాణ్ మూడుసార్లు విడాకులు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. ఆ లెక్కన, నాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌ను అరెస్ట్ చేయాలని నారాయణ డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మం గురించి మాట్లాడిన అంశంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, "మూడు పెళ్లిళ్ల" అంశాన్ని తెరపైకి తెచ్చి తనపై విమర్శలు చేస్తున్నారని నారాయణ అన్నారు. తాను ఆ కోణంలో మాట్లాడలేదని, "సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా?" అని మాత్రమే ప్రశ్నించానని స్పష్టం చేశారు. "సనాతన ధర్మంలో విడాకులు లేవు. ఒకసారి పెళ్లి చేసుకున్న తర్వాత భర్త ఎంత వేధించినా, ఎంత ఏడిపించినా, ఎంతటి ఎదవ పనులు చేసినా భార్య అతనితోనే కాపురం చేయాలి. భర్తను వ్యతిరేకిస్తే పాపానికి పోతారని, భర్త చనిపోతే చితిమంటలపైన భార్యను కూడా తగలబెట్టే క్రూరమైన సారాంశం దానిది" అని నారాయణ విమర్శించారు. అలాంటి సిద్ధాంతాన్ని పవన్ కల్యాణ్ నెత్తిన పెట్టుకుని మాట్లాడుతున్నప్పుడు, విడాకులే లేని ధర్మంలో ఆయన ముగ్గురికి విడాకులు ఎలా ఇచ్చారని తాను ప్రశ్నించినట్లు తెలిపారు.పవన్ కల్యాణ్ ముగ్గురిని ఒకేసారి పెళ్లి చేసుకున్నారని తాను అనలేదని, విడాకులు తీసుకుని వివాహాలు చేసుకున్న విషయం వాస్తవమేనని, అది తనకు తెలుసని నారాయణ పేర్కొన్నారు. తాను మొదటిసారిగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నానని, సనాతన ధర్మంలో విడాకులు లేనప్పుడు అది పవన్ కల్యాణ్ కు ఎందుకు వర్తించదని అడిగినందుకే తనపై అనవసరంగా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు."సనాతన ధర్మం అనేది అరాచకమైనది. అది భారత వ్యవస్థను మొత్తం వెనక్కి తీసుకెళ్లే క్రూరమైన చర్య. అలాంటి క్రూరమైన ఫిలాసఫీని ప్రచారం చేయడం చాలా ఘోరమైనది" అని నారాయణ తీవ్రంగా విమర్శించారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని అరెస్ట్ చేయాలని పవన్ కల్యాణ్ అంటున్నారని, కానీ తాను మాత్రం సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌నే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఇది మన లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకమైన పద్ధతి అని ఆయన అభిప్రాయపడ్డారు. కాబట్టి, సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని కాకుండా, దానిని సమర్థించే వారిపై చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు.

# సీఎం రేవంత్ నిర్లక్ష్యంతో రాష్ట్రానికి అరిష్టం

సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రానికి అరిష్టం జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయంలో రోగులకు అన్నం పెట్టలేని దుస్థితి నెలకొందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నమే తుబద్ధాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాడు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మరీ.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి ప్రజల్ని మోసం చేశారు. ఎములాడ రాజన్న గుడిలో రోజూ కోడెలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు. మానసిక పరిస్థితి బాగాలేక దవాఖానాలో చేరిన వారికి సరైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఉన్నరు. వడ్ల కుప్పల మీద రైతుల ఊపిరి ఆగిపోతుంటే, ఈ ప్రభుత్వం అందాల పోటీలపై శ్రద్ధ పెట్టింది. 40 వేల కోట్ల రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదు. పంటలు కోతకొచ్చి అమ్ముకున్నా ఇప్పటివరకు రైతులకు యాసంగి రైతుబంధు రాలేదు. కొత్త రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదు. ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు. కాంగ్రెస్?పాలనంతా ఆగమాగం. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ నాయకులు సొంత ఆదాయం మీద దృష్టి పెడుతున్నారు తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలి. రైతులకు బాకీ పడ్డ మూడు పంటల 18 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలి 'అని డిమాండ్?చేశారు.

# అందుకే 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

ప్రజలు పెద్దఎత్తున తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని జగన్ పేర్కొన్నారు.

జగన్ ఈ మేరకు నేడు సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు ఏడాది పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సరిగ్గా ఏడాది క్రితం, జూన్ 4న, చంద్రబాబు ఎన్నో గొప్ప వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు, కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బదులుగా, ఆయనను నమ్మిన ప్రజలనే దగా చేశారు. ఆయన అసత్య ప్రకటనలు, విఫలమైన హామీలు, మరియు దారుణమైన వెన్నుపోటు రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశలోకి నెట్టాయి" అని విమర్శించారు.ఈ నేపథ్యంలోనే తాము 'వెన్నుపోటు దినం'కు పిలుపునిచ్చామని, దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. "ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు... అబద్ధాలు, మోసాలను చూస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మౌనంగా ఉండరనే బలమైన సందేశం ఇది" అని జగన్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం, మోసపోయిన ప్రజల బాధ, నిరాశ, ప్రతిఘటనలకు అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. "ఈరోజు అణగారిన ప్రజలతో పాటు నిలబడి, ఈ నిజాన్ని వినిపించడానికి భుజం భుజం కలిపి నిలబడిన ప్రతి వైసీపీ నాయకుడికి, కార్యకర్తకు, పౌరుడికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు. న్యాయం, ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, వారి ప్రయోజనాల కోసం తమ పోరాటం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. తమ పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని జగన్ తెలిపారు.

# ప్రజల వద్దకే భూభారతి ప్రజలు సాద్వినియోగించుకోవాలి,

**ఎమ్మార్వో శ్రీకాంత్**



**జూన్ 04 (సీ కే న్యూస్) చేగుంట:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమాన్ని చేగుంట మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గౌరవ జిల్లాకలెక్టర్ ఆదేశాను సారంగ బుధవారం నాడు వల్లభాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు ను అదనపు కలెక్టర్ మెంచు నగేశ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించినారు. ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూముల కొనుగోలుకు సంబంధించి ఉండడంతో అర్జిదారులతో ముచ్చటించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల కొనుగోలు – అమ్మకాలు జరుగరాదని, ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ప్రభుత్వ తదుపరి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.ఒక రైతు కుటుంబ భూ వివాదం ను చెప్పగా, కుటుంబ సభ్యులతో రాజి మార్గమే, రాజ మార్గమని, అలా కుదరని పక్షంలో రెవెన్యూ శాఖ తరుపున మేము ప్రయత్నం చేస్తామని , అలా కూడా కుదరని పక్షంలో సివిల్ కోర్టు కు ఆశ్రయించవలసిందిగా తెలిపారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం అర్జీలను సమర్పించినట్లయితే, ఇట్టి అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, డీప్టి స్వప్న, సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆర్ఐ లు జయభారత్ రెడ్డి, సంతోష్, మండల సర్వేయర్ రవీందర్, గ్రామ పంచాయతీ స్పెషల్.ఆఫీసర్ భూమేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి సువర్ణ ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

● **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 04,** భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మిదేవిపల్లి తాసిల్దార్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యపై ఫిర్యాదు మేరకు విజిట్ చేసిన తూప్రాన్ డిఎస్పి



**జూన్ 04 (సీ కే న్యూస్)చేగుంట:**చేగుంట మండలం పోల్లంపల్లి గ్రామనికి చెందిన, కొండి సత్యనారాయణ, తండ్రి రామయ్య, తను కొనుగోలు చేసిన, 218 సర్వేనెంబర్ లో గల 20 గుంటల భూమిని మాకు గరిగే సత్తయ్య, భూమినీ అమ్మినాడు, మాకు, రావలసిన 20 గుంటల భూమి కొలతలు, చేసి ఇవ్వకపోవడంతో,వారికి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది మరియు గ్రామ పెద్దల సమక్షంలో కూడా ఇలా ఎన్నోసార్లు మా భూమిని మాకు కొలతలు చేసి ఇవ్వాలని కోరగా, స్పందించకపోవడంతో, భూ వివాదంపై తూప్రాన్ డిఎస్పి కి ఫిర్యాదు చేయగా, వెంటనే వారు స్పందించి, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డితో కలిసి, బుధవారం నాడు, ఆ 218 సర్వే గల భూమిని, పోల్లంపల్లి గ్రామ ప్రజల, సమక్షంలో, ఆ యొక్క భూమి వివరాలు కొనుగోలు చేసిన వ్యక్తిని అడిగి తెలుసుకున్నారు, భూమి యజమాని తమకు న్యాయం చేయాలని వారిని కోరగా వెంటనే స్పందించి, న్యాయం జరిగేలా చర్యలు చేపడతారని వారికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి, నరేందర్ గౌడ్ జవ్వాజి, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కానిస్టేబుల్స్, పోల్లంపల్లి గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో ఎమ్మార్వో దశరథ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు లో రైతుల నుండి భూ సమస్యల అర్జీలను తీసుకునే కార్యక్రమం నిర్వహించినారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలన చేసి రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు భూమి విస్తీర్ణం హెచ్ తగులు వారసత్వ భూములు భూ స్వభావం తప్పులు నిషేధిత జాబితాలో ఉన్నప్పుడు సమస్యలు సర్వే నెంబరు మిస్సింగ్ పట్టా పాస్ బుక్ లు లేకపోవడం ప్రభుత్వ భూములను నవీకరించడం సాదా బైనామ కేసులు హద్దుల నిర్ధారణ పార్ట్ బీలో చేర్చిన భూముల సమస్యలు భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలను సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారని అలాగే నిర్దేశిత గడువులోపు భూముల సమస్యలను పరిష్కరిస్తారని మాట్లాడినారు.

ఈ రెవెన్యూ సదస్సులో ఆర్ఐ కరుణాకర్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేశం, అశ్విని రెవెన్యూ ఆఫీస్ సిబ్బంది కలమ్మ విజయ జాంగిర్ అటెండర్ పాల్గొన్నారు నాగారంలోని రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 18 అర్జీలను స్వీకరించినారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.

**టేకుల సోమవారం మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్.**



రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని కోరినారు .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 4.** మీడియాతో మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందన్నారు,

కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు, ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి,దరఖాస్తులు చేపట్టడం, జరుగుతున్నదనీ. గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న,విషయాన్నీ గ్రహించిన,కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు. వలిగొండ మండల ప్రజలు

# భువనగిరి టౌన్ నూతన %జX% రమేష్ గారిని సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్**

**4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ గారిని ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ %ఎ,ర%,బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పీకేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ సమావేశంలో శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగ్ రావు విజయ్ గౌడ్

# పేదింటి పెళ్లి కూతురు వివాహానికి సహాయం అందజేత, సేవ స్వభావం కలిగి, పరంజ్యోతి



**జూన్ 04 ( సీ కే న్యూస్) చెగుంట :**
పేదింటి ఆడపడుచు పెళ్లికి బియ్యం అందజేసిన పరంజ్యోతి

చేగుంట.. చేగుంట మండల కేంద్రానికి చెందిన సోమ కళావతి భూములు ల కూతురు తేజశ్రీ వివాహం కోసం తన వంతు సాయంగా ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,అమాలీ సంఘం అధ్యక్షులు సోమ వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ పొట్టి పోచయ్య , కట్ట శ్రీనివాస్,హమాలీ సంఘం అధ్యక్షులు సోమ వెంకటేష్, భూములుతదితరులు పాల్గొన్నారు

# సీతంరాజు సుధాకర్ సమక్షంలో టీడీపీలో చేరిక



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 04 :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి,ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. బుధవారం అయన కార్యాలయంలో జీవీఎంసీ 38వార్డ్ వైసీపీ ఇంచార్జి, శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ట్రస్ట్ బోర్డ్ మాజీ ధర్మకర్త బెహరా వెంకటరత్నం,38వార్డ్ వైసీపీ బూత్ ప్రెసిడెంట్లు,కార్యకర్తలు సీతంరాజు సుధాకర్ సమక్షంలో టీడీపీలో చేరారు.వారికి సీతంరాజు సుధాకర్ తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీతంరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్టం సర్వనాశనమైపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిదిశగా పయనిస్తోందన్నారు.తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు.అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతుగా అనేకమంది స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు.బెహరా వెంకటరత్నం మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సీతంరాజు పనితీరుపై ఆకర్షితురాలై అయన పిలుపు మేరకు అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు తెలిపారు.అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

# తృటిలో తప్పిన ఆర్టీసీ బస్సు పెను ప్రమాదం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి జిల్లా ఆత్మకూర్ (ఎం )మండలం తుక్కాపురం స్టేజి వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం. హైదరాబాదు నుండి తొర్రూరుకు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ఎనకవైపుకు రెండు టైర్లు పేలిపోవడంతో చాకచక్యంగా డ్రైవర్ అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది, సుమారు 50 మంది వరకు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

# కొరటికల్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

**సుశ్రుత గ్రామీణ వైద్యుల సంగం మండల అధ్యక్షులు శ్రీరాముల ఆత్రి**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని కోరటికల్ గ్రామంలో శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడ లోని నియో విజన్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం సహకారంతో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు శ్రీరాముల అత్రి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి చూపు తేడా అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని కోరారు . కన్న తల్లి లాంటి స్వంత ఊరి ప్రజలకు నా వంతు సేవలు అందించే ఉద్దేశ్యంతో నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు . గ్రామ ప్రజలు , మహిళలు , వృద్ధులు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు , సూర్య , నియో విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి......

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **9 కోట్ల 63 లక్షల రూపాయలతో చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు**
- **కూసుమంచిలో జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన**
- **కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి, జూన్ - 4:**గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

బుధవారం మంత్రివర్యులు కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట - అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు.

చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు.

చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.

పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే చెక్క ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలి పాక గ్రామం.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 4.**

మీడియాతో మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు, ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి,దరఖాస్తులు చేపట్టడం, జరుగుతున్నదనీ. గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న,విషయాన్నీ గ్రహించిన,కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కరమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు. వలిగొండ మండల ప్రజలు రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని కోరినారు .

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **12 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -04:**దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హొదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.

పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.

పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం విచ్చేసిన సినీ నటుడు గగన్ విహారి.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,**పుష్ప సినిమా తో ఫేమస్ అయిన యక్టర్ గగన్ విహారి బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శన అనంతరం భద్రాచలం పవన్ డాన్స్ అకాడమీకి వచ్చారు.. ఈ సందర్భంగా గగన్ బాబు మాట్లాడుతూ శ్రీ సీతారామ స్వామి ని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని,

చాలా ఏళ్ల క్రితం పుష్కరాల టైమ్ లో వచ్చానని అప్పుడుతో పోలిస్తే ఇప్పుడు టెంపుల్ చాలా డెవలప్ అయిందని.. కొరియోగ్రాఫర్ పవన్ మంచి డాన్సర్ ని నేను హీరోగా చేస్తున్న చిత్రంలో ఒక పాట కొరియోగ్రాఫ్ చేయబోతున్నాడని..పవన్ భద్రాచలంలో ఇనిస్ట్యూట్ పెట్టి ఎంతోమందికి డాన్స్ నేర్పించడం గొప్ప విషయం అని, భద్రాచలం నుంచి ఎంతోమంది నటులు, డ్యాన్సర్లు వచ్చే తెలుగు సిని పరిశ్రమకు వచ్చి సక్సెస్ అయ్యారు, అలాగే ఇక్కడ నుంచి డాన్సర్లు సినీ పరిశ్రమంలోకి వచ్చి సత్తా చాటు కొని మంచి స్థానం లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానిఅన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 04,**బుధవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలన పోయి నేటికి సంవత్సరం సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న చింతలపూడి జనసేన నాయకులు రామరాజ్యం వచ్చింది అంటూ



ఏలూరు చింతలపూడి జంగారెడ్డిగూడెం సి కే న్యూస్ :ఏలూరు జిల్లా చింతలపూడి టౌన్ సైకో పాలనా పోయి నేటికీ ఒక సంవత్సరం పూర్తయినా సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పిలుపు మేరకు చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య ,ఆదేశాలు మేరకు చింతలపూడి మండలం అధ్యక్షులు చిదరాల మధు బాబు గారి ఆధ్వర్యంలో చింతలపూడి పట్టణం లో జనసేన ంటీడీపీ ంబీజేపీ లినాయకులు కార్యకర్తలు అభిమానులు పాత బస్టాండ్ దగ్గర అంబేద్కర్ గారి విగ్రహానికి పూల దండాలు, వేసి నివాళులు అర్పించి అనంతరం పాత బస్టాండ్ నుండి భారీ ర్యాలీ గా గాంధీ బొమ్మ సెంటర్, వరకు చేసి, బోసు బొమ్మ సెంటర్ లో భారీగా బాణాసంచా కాల్చి అంగరంగ వైభావంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మూడు పార్టీలా అధ్యక్షులు ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవధకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న భజరంగ్ దళ్.....

- గోవధ నిషేధం అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్ఐ రంజిత్ రెడ్డి... .






కుత్బుల్లాపూర్ సి కే న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ ప్రధాన రహదారిపై అక్రమంగా ఆవును తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ యువత దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు వెంటనే స్పందించిన ఎస్ఐ రంజిత్ రెడ్డి పోలీసులను పంపించి శ్రీరంగవరం నుండి జగంపేటకు తరలిస్తున్న ఆవు వున్న వాహనాన్ని తరలిస్తున్నవారిపై కేసు నమోదు చేసి కాపాడిన ఆవును దుందిగల్ పోలీసుల ఆధ్వర్యంలో గాజులరామారం పరిధి మహాదేవపురంలోని గోశాలలో అప్పజెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ఐ రంజిత్ రెడ్డి గోవధ నిషిద్ధమని తెలిసినా కొందరు అక్రమంగా గోవులను తరలించి గోవదకు పాల్పడుతున్నరని వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు గోవధకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని సమాచారం అందించిన గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ సంఘ యువతను ఎస్ఐ రంజిత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ యువకులు చిన్నా ముదిరాజ్ , శ్రావణ్ , నితీష్ , నవీన్ , వర్ధన్ , విష్ణు , కళ్యాణ్ , మహేష్ , చింటూ , వంశీ , బన్నీ , దుందిగల్ చిన్న , దుండిగల్ మనీ యాదవ్ , పలువురు యువత పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన మొదలై - పీడా విరగడై ఏడాది పూర్తయిన సందర్భంగా కొయ్యలగూడెం సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



ఏలూరు పోలవరం సి కే న్యూస్ రాష్ట్రంలో సుపరిపాలన మొదలై - పీడ విరగడ ఏడాది పూర్తయిన సందర్భంగా సంక్రాంతి - దీపావళి పండుగ నిర్వహణకు జనసేన పార్టీ పిలుపునిచ్చ నేపథ్యంలో బుధవారం రాత్రి కొయ్యలగూడెం మండల కేంద్రంలో జనసేన ఎన్డీఏ కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు.

ఈ సంబరాల్లో భాగంగా కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆశలకు వెలుగుల వేసిన దీపావళి ఇలాంటి పాలన మొదలై సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈరోజు మన రాష్ట్రం మీద వెలుగుల జల్లు కురుస్తుందని, సైకో పాలనకి అంతం పలికి, ప్రతి పౌరుడు స్వేచ్ఛ ప్రశాంతత పొందిన రోజు ఈ రోజు అని,ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజుని,పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు జూన్4 అని,ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ. అభివృద్ధి పట్టాలెక్కించామని రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే 4 ఏళ్లలో నియోజకవర్గంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ%ర్త% కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**-లారీ, కారు ఢీకొని ఒకరి మృతి**



చౌటుప్పల్, సి కే న్యూస్ చౌటుప్పల్లో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న రెండు కార్లు ప్రమాదవశాత్తు ఒకదానికొకటి ఢీకొని రోడ్డుకు ఎడమ వైపుకు వెళ్లాయి ఇదే సమయంలో వాటి వెనకాలే వస్తున్న ఏపీ 39 వై 9688 నెంబర్ గల లారీ రెండు కార్లను ఢీకొట్టడంతో ఒక కారులో ప్రయాణిస్తున్న శ్రావణి(29) అనే మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారులో ఉన్న మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మధురానగర్ లో పర్యటించిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...




ఎల్బీనగర్, సి కే న్యూస్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని మధురానగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు వీధుల్లో మంచినీటి పైపు లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలపడంతో, స్పందించిన కార్పొరేటర్ సంబంధిత జలమండలి అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా మంచినీటి పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమల్, నరేష్, యాదగిరి, ప్రసాద్, మహేశ్వరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..

**కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**మంచాల మండలానికి 93 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు..**

రంగారెడ్డి జిల్లా, మంచాల, సి కే న్యూస్ :ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచాల మండలానికి చెందిన 93 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మ, బైరిక రమాకాంత్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగే వెంకటేష్, కావలి శ్రీనివాస్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, కారింగు జంగయ్య గౌడ్, ముచ్చర్ల వెంకటేష్, మహేందర్, పెర్క మూర్తి, పల్లాటి జయానందం, ఎర్రుపల రాజు, బాలు నాయక్, గజ్జి ఐలయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, బద్దుల బాలయ్య, మార సురేష్, లొంగారి మల్లేష్, కందకట్ల జైపాల్ రెడ్డి, కిషన్ నాయక్, వస్పరి కుమార్, కసరమోని రాజేష్, పాండాల శ్రీనివాస్, చేతల్ల సతీష్, రాచకొండ సురేష్, జె.కె. రావుల భాషయ్య, కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్, పూజారి ప్రభాకర్, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై ఏపీడి ఆరా...

- కల్లుకుంట గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై ఏపీడీ లోకేశ్వర్ తనిఖీ...




పెద్దకడుబూరు మండలం సి కే న్యూస్ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బోయ శివరాం పై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ఎంఎంఎస్ యాప్లో తప్పులు చేస్తూ అక్రమలపై పాల్పడి అధిక ఉపాధి కూలీలకు హాజరు వేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ చేసినటువంటి తప్పులకు పక్కా సమాచారంతో ఏపీడీ కల్లుకుంట గ్రామాన్ని బుధవారం చేరుకొని ఉదయం గ్రామ పెద్దల సమక్షంలో ఆయన విచారించడం జరిగింది. ఈ విచారణలో నిజం తేలితే ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు త్వరలోనే చర్యలు తప్పవని ఏపిడి లోకేశ్వర్ పేర్కొన్నారు. ఒకే మాస్టర్లో పదిమంది వేసికర్స్ హాజరు వేసి, అదే వేసికర్స్ ను మళ్లీ మళ్లీ ఎన్ఎంఎంఎస్ యాప్లో ఫోటోలు తీసి హాజరు వేసి అప్లోడ్ చేయడంపై ఆయన తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో మేటీలు 6 రోజులకు డిమాండ్ తీసుకుంటే 3 రోజులకు ఓటిపిలు చెప్పడం జరుగుతుందని, మేటీలు ఏపీడీకి ఫిర్యాదు చేశారు. అది కూడా సరైన సమయానికి చెప్పడం లేదని, ఉదయం 6 గంటలకు పనికి వెళ్తే పని ముగించుకున్న కూడా 10 గంటల వరకు వేసికర్స్ అందరు వేచి చూడాల్సి వస్తుందని మేటిలో ఏపీడీ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్, ఈసీ. ఖాదర్బాషా, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, ఇతర మేటిలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...





# అందరివాడు... మన రాఘు రాముడు

## ఆపదలో అపద్బాంధవుడు



- నేటితో.. ప్రజాసేవలో  ఏడాది పూర్తి చేసుకుంటున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం
- రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం
- 92.64 శాతంతో పార్లమెంట్ కు హాజరు
- ఇప్పటివరకు 60 అంశాలపై లోక్ సభలో ప్రస్తావన
- పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఉమ్మడి జిల్లా పరిధి సమస్యల వివరణ
- మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ముంపు గ్రామాల్లో వారం రోజులపాటు పరామర్శలు
- నిత్యావసర సరుకుల పంపిణీ
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని తన నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు
- ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు రూ. 145 కోట్ల కేటాయింపు
- ఇప్పటివరకు 1,147 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. రూ. 2.28 కోట్ల లబ్ధి
- నేడు ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు, రక్తదాన శిబిరం నిర్వహణ



**సి క్ న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం: ఇటు రాజకీయాల్లో, అటు ప్రజాసేవలో తనదంటూ ప్రత్యేక శైలిలో దూసుకుపోతున్న రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి నేటి(జూన్ 5వే తేదీ)కి తొలి ఏడాదిని పూర్తి చేసుకుంటున్నారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వపరంగా ఏదో ఒక లబ్ధి చేకూరేలా.. కృషి చేశారు.

### ఈ ఏడాది కాలంలో.. ప్రధాన అంశాలు కొన్ని ఇలా..

పార్లమెంట్లో తొలి అంశంగా.. మరుగున పడిన కొత్తగూడెం విమానాశ్రయం అంశాన్ని లేవనెత్తారు. పలుమార్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసి వివరించడంతో.. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏఐఏ) నుంచి ప్రత్యేక బృందం వచ్చి కొత్తగూడెంలో సర్వే పూర్తి చేసింది. పలువురు కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి... సమస్యలు వివరించి.. డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ మార్పు కోరి..

కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని గతేడాది నవంబర్ 27వ తేదీన కలిసి.. ఖమ్మం - దేవరపల్లి అలైన్మెంట్, కోదాడ - ఖమ్మం హైవే పురోగతి, పొన్నేకల్ - దంసలాపురం మార్గంలో సర్వీస్ రోడ్డు మంజూరుకు కృషి చేశారు. కేంద్ర రైల్వే మంత్రిని, రైల్వే జీఎంలను కలిసి.. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాలని కోరి.. ప్రత్యామ్నాయంగా పాపటపల్లి కురవి మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. అలాగే.. ఖమ్మం, కొత్తగూడెంలలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ల ఎదుటి రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగేలా కృషి చేశారు.

పార్లమెంట్ సమావేశాలకు 92.64 హాజరు.. 60 అంశాలపై ప్రస్తావన ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. లోక్ సభ సమావేశాలకు సంబంధించి మొత్తం నాలుగు సెషన్ లలో 68 రోజులు జరగ్గా.. 63 రోజులు హాజరయ్యారు. మొత్తం 92.64 హాజరు శాతం నమోదయింది. 53 అన్ స్టార్డ్ ప్రశ్నలు, స్టార్డ్ ప్రశ్నలు మూడు, 377 నిబంధన కింద 4 మొత్తం 60 ప్రశ్నలు సంధించారు. ఇందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన అంశాలను ప్రస్తావించారు.

### ప్రజా సేవలో ఎప్పుడూ ముందే..

ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. వారికి ప్రభుత్వ పరంగా.. వ్యక్తిగతంగా సాయం అందేలా ఎంపీ రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ఎంపీ రఘురాం రెడ్డి వరద ప్రభావిత కాలనీలు, గ్రామాలకు వెళ్లి.. మోకాలి లోతు నీటిలో ఇంటింటికీ తిరుగుతూ బాధిత కుటుంబాలను పరామర్శించారు. వ్యక్తిగతంగా నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు పంపిణీ చేశారు.



అలాగే ఇప్పటివరకు.. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులు మొత్తం రూ. 145 కోట్లను ఉభయ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించారు. అలాగే ఇప్పటివరకు 1,147 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.2.28 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నేడు ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. రక్తదానంపార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా.. గురువారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు ఉంటాయి.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# జగన్ లో ఆ తొందరెందుకు? అంతటి ఆరాటమెందుకు?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు.

**ఆరు నెలల నుంచే...**

జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది.

**రెండేళ్లవుతున్నా కేసీఆర్...**


పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు.

**ఏపీలో జగన్ మాత్రం...**

కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.

# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**
**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**
**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**



పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..

**శారీరక కదలికలు, వ్యాయామం**

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

**మెదడుకు శక్తినిచ్చే ఆహారం**

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

**తగినంత మంచి నిద్ర**

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

**ధ్యానం చేయడం**

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

**సోషల్ యాక్టివిటీస్..**

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

**మెదడుకు మేత.. పజిల్స్..**

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

**కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..**

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**చేతి రాతను ప్రాక్టీస్ చేయడం**

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.

**కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం**

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

**పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం**

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు



'తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి'.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. 'అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? 'అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. 'తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి'అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.

**రెండు పనులు ఒకేసారి**

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

**మంచి మసాల దినుసులు**

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**చల్లని నీళ్లు తాగండి**

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చు వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

**కొంచెం నడుస్తూ**

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

**కళ్లని మోసం చెయ్యండి**

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

**వీటిని మర్చిపోండి**

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. 'ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?", చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

**తక్కువ క్యాలరీలు**

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.

# రెడ్ డ్రెస్‌లో మెరిసి పోతున్న మీనూ



'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. టాలీవుడ్‌లో మొదటి సినిమాతో బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా లక్కీగా మరిన్ని ఆఫర్లు దక్కాయి. రవితేజ ఖిలాడీ సినిమాలో నటించడంతో మరో అవకాశంను సొంతం చేసుకుంది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడీ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. దాంతో మీనాక్షి చౌదరికి మరోసారి నిరాశ మిగిలింది. హిట్ 2 సినిమాలో హీరోయిన్‌గా నటించి సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకుంది. సక్సెస్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటున్న మీనాక్షి చౌదరికి 2024లో ఏకంగా ఆరు సినిమాల్లో నటించింది. ఆ సినిమాల్లో లక్కీ భాస్కర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ ఏడాది ఆరంభంలోనే వెంకటేష్‌తో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. అందులో పోలీస్ ఆఫీసర్‌గా నటించడంతో పాటు, కామెడీ యాంగిల్‌ను కూడా చూపించింది. మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో మీనాక్షి చౌదరి సినిమాల ఎంపిక విషయంలో జాగ్రత్త పడుతోంది. మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఆమె హీరోయిన్‌గా సినిమాల్లో కనిపించడం కంటే ఎక్కువగా సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటుంది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. అంతే కాకుండా నాగ చైతన్యతో కలిసి ఒక సినిమాను ఈ అమ్మడు చేస్తుంది. సినిమాల షూటింగ్‌తో బిజీ బిజీగా ఉన్నా ఇలాంటి ఫోటో షూట్స్‌ను రెగ్యులర్‌గా ముద్దుగుమ్మ షేర్ చేస్తూనే ఉంది. తాజాగా మరోసారి రెడ్ డ్రెస్‌లో అందమైన తన ఫోటోలను షేర్ చేసింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత మీనాక్షి చౌదరికే చెల్లింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రెడ్ డ్రెస్‌లో కవ్వించే చూపులతో మీనాక్షి ఆకట్టుకుంది. మీనాక్షి చౌదరి ఎలాంటి ఔట్ ఫిట్‌లో అయినా భలే అందంగా ఉంటుంది అంటూ మరోసారి ఈ ఫోటోలను చూస్తే అనిపిస్తుంది అంటూ అభిమానులు, సోషల్ మీడియా జనాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది మహేష్ బాబు సినిమా గుంటూరు కారంలో ముఖ్య పాత్రలో నటించిన మీనాక్షి చౌదరి మట్కా, మెకానిక్ రాకీ సినిమాల్లోనూ నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. విభిన్నమైన పాత్రల్లో నటించడం ద్వారా ప్రతి సినిమాతో భిన్నంగా కనిపిస్తూ వస్తున్న మీనాక్షి చౌదరి ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల్లోనూ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతుంది. హిందీ సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వస్తున్నాయట, కానీ ప్రస్తుతానికి తెలుగు సినిమాల్లోనే ఎక్కువ చేయాలనే ఉద్దేశంతో నో చెబుతుందట. కోలీవుడ్‌లోనూ నటించేందుకు ఈమె ఆసక్తిగా ఉంది. త్వరలోనే తమిళ్ స్టార్ హీరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## మేధా శంకర్ యొక్క బోల్డ్ & బ్యూటిఫుల్ పవర్ పోజ్



## డెస్టినేషన్ వెడ్డింగ్‌లో ప్రణీత సుభాష్ పాస్టెల్ సొగసులో మెరుస్తోంది





## 'గ్యాంగ్' తర్వాత సూర్య-కీర్తి కాంబో మిస్.. ఆ తెలుగు హీరోనే కారణమా?

'మహానటి'గా తెలుగు ప్రేక్షకులను అలరించిన కీర్తి సురేశ్, ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయి తన నటనతో మెప్పించగల నటిగా పేరుపొందింది. ఆమె పెళ్లి తర్వాత కూడా సినీ కెరీర్ కొనసాగిస్తూ వరుస ఆఫర్లతో బిజీగా మారింది. తాజాగా, ఓ ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తమిళ హీరో సూర్యతో కలిసి నటించే అవకాశాన్ని కీర్తి సురేశ్ వదులుకుందని, దీనికి కారణం ఓ తెలుగు హీరో సినిమా అని అంటున్నారు . ప్రస్తుతం సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఆయన 46వ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించే అవకాశం కీర్తి సురేశ్‌ను వరించిందట. అయితే, విజయ్ దేవరకొండతో జతకట్టే అవకాశం రావడంతో కీర్తి సురేశ్ సూర్య సినిమాను వదులుకుందని తెలుస్తుంది . సూర్య, కీర్తి గతంలో 'గ్యాంగ్' సినిమాలో కలిసి నటించారు. మరి ఈ కొత్త ప్రచారంలో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ, కీర్తి పెళ్లి తర్వాత కూడా వరుస ఆఫర్లతో దూసుకుపోతోందని స్పష్టమవుతోంది. బాలీవుడ్‌లో కీర్తి సురేశ్ తొలి సినిమా 'బేబీ జాన్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, ఆమెకు అక్కడ మరో అవకాశం దక్కింది. దేశంలోని ప్రస్తుత విద్యా వ్యవస్థ విధానంపై బాలీవుడ్‌లో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేశ్, రాజ్ కుమార్ రావు సరసన నటించనుందని సమాచారం. 'సెక్టార్ 36' ఫేమ్ ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారట. పలువురు బాలీవుడ్ దర్శకనిర్మాతలు ఇప్పటికే కీర్తితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఇది ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. ఇక సూర్య విషయానికి వస్తే, ఆయన వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. ఇటీవల 'కంగువా' సినిమాతో బిజీగా ఉన్న ఆయన, ఇప్పుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో కొత్త సినిమాను మొదలుపెట్టారు. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలతో వెంకీ అట్లూరి సౌత్ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో కీర్తి సురేశ్ ఎంపికపై వస్తున్న వార్తలు సినిమా పరిశ్రమలో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.